తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
29 జనవరి 2026
పేజీలు : 8
Follow :

## మున్సిపల్ ల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులు

# విజయం సాధించాలి











- రెండు సంవత్సరాల కాలంలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు
- పార్లమెంట్ పరిధిలో మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా కృషి చేయాలి
- రానున్న రోజుల్లో 21 కోట్లతో మరింత అభివృద్ధి
- విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ శ్రేణులకు కండువా కప్పిన మంత్రులు
- శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు

**సుల్తానాబాద్,జనవరి 28(జనంసాక్షి) :** మున్సిపల్ ల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మున్సిపల్ ల పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఐల రమేష్ తన భారీ అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మంత్రులు ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ముందుగా పట్టణంలో ద్విచక్ర వాహన, మహిళలతో బాణాసంచా పేలుస్తూ భారీ ర్యాలీ స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో పెద్దపల్లి లో 63 కోట్లు సుల్తానాబాద్ 15 కోట్లా రూపాయలతో మున్సిపాలిటీలలో అభివృద్ధి పరిచమని తెలిపారు పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మిగతా 8లో

# నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జనవరి 28 (జనంసాక్షి) :** నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరి శీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి, మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్లు స్వీకరిస్తు న్నామని, రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 124 వార్డుల పరిధిలో 62 రిటర్నింగ్ అధికారులు, 62 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు 16 నామినేషన్లు

## కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5, బీజేపీ 3



**వేములవాడ, జనవరి 28 (జనంసాక్షి)** వేములవాడ మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో పట్టణంలో రాజకీయ కోలాహలం మొదలైంది. మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులకు గాను నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. తొలిరోజు మొత్తం 16 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ మద్దతుదారులతో తరలివచ్చి నామినేషన్ పత్రాలను సమర్పించారు.?మొదటి రోజు దాఖలైన నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే.. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధికంగా 8 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, బీఆర్ఎస్ పార్టీ నుండి 5 మంది, బీజేపీ నుండి ముగ్గురు అభ్యర్థులు తమ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులెవరూ మొదటి రోజు నామినేషన్లు వేయలేదు. ఎన్నికల నియమావళిని అనుసరించి అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించారని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని 28 వార్డుల్లోనూ ప్రధాన పార్టీల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశం ఉందనీ పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ పోలీస్ బందోబస్తు

## కరీంనగర్ సిపి గౌస్ ఆలం



**వీణవంక జనవరి 28 (జనంసాక్షి)** వీణవంక మండల కేంద్రం వీణవంక చల్లూరు,కోర్కల్,పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో సారలమ్మ గద్దెకు రాగా, వీణవంక మండలం కేంద్రములో మాత్రం భారీ పోలీస్ బందోబస్తు నడుమ బుధవారం రాత్రి సారలమ్మ గద్దెకు చేరుకుంది.ఆయా గ్రామ శివారు ప్రాంతాల నుండి కోయ పూజారుల పూనకాలతో డప్పు చప్పుళ్ళు,నృత్యాల మధ్య ఆయ గ్రామాల జాతర కమిటీల చైర్మన్ లు వీణవంకలో పాడి రామకృష్ణ రెడ్డి,పాడి ఉదయ్ నందన్ రెడ్డి,కోర్కల్ గ్రామంలో కర్ర హరిన్ రెడ్డి, పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి రవీందర్ రెడ్డి,పరిపాటి లక్ష్మారెడ్డి, చల్లూరు గ్రామంలో బొంగోని రాజయ్యాల తోపాటు కమిటీ సభ్యులు ఆయా గ్రామాల వాసులతో భారీ ఊరేగింపుగా సారలమ్మను గద్దెకు తీసుకొచ్చారు.కాగా వీణవంక మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఎసిపి మాధవి ఆధ్వర్యములో సుమారు 100 పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.వీణవంక లో కరీంనగర్ సిపి గౌస్ ఆలం సైతం హాజరై సారలమ్మ ను ఊరేగింపు తీసుకెళ్లే పరిస్థిని పర్యవేక్షించారు.హుజురాబాద్ ఏసిపి మాధవికు పలు సూచనలు చేశారు. 50 సంవత్సరాల చరిత్ర గల వీణవంక సమ్మక్క సారలమ్మ మినీ మేడారం మహా జాతర నిర్వాహకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి కు పరిస్థితి పై అడిగి తెలుసుకొన్నారు. జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,ఎస్ఐ ఆవుల తిరుపతి కార్యక్రమంలో చుట్టుపక్కల ఆయా గ్రామాల సర్పంచులు పూదరి రమ్య కృష్ణా,అనిల్,గజ్జెల మొగులయ్య, తోపాటు అన్ని పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు.

## అజిత్ పవర్ మృతి పట్లగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) : బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ జీ విషాదకరంగా మరణించడం తీవ్రగ్భ్రాంతికి, బాధకు గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ఎక్స్( ట్విట్టర్ ) వేదికగా తెలిపారు. ఆయన నాయకత్వం, దశాబ్దాల ప్రజా సేవను స్మరించుకుంటాము.. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి, మద్దతుదారులకు, మహారాష్ట్ర ప్రజలకు తన సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు భాగవతుల శంకర్ తల్లి అమృతమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను, గిట్ల అజయ్ రెడ్డి కుటుంబ సభ్యులను, గూడూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. మంథని మండల పరిధిలోని గద్దలపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు రాయినేని దేవేందర్, గోస్కుల నారాయణ, కుర్మశెట్టి మల్లయ్య, రాచకొండ బుచ్చమల్లు, వంగరి రామయ్య, లింగం రాయమల్లు ,ఓదెలు, గోస్కుల నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. పుట్టపాక గ్రామంలో సింగర్ కన్నూరి ఆనంద్ తల్లి అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి శ్రీధర్ బాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నరు. అనంతరం పుట్టపాక గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, సంపత్ తండ్రి కన్నూరి ఓదెలు మరణించగా వారి కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు.

## తపాలాశాఖ ఉద్యోగి మృతి



మేడిపల్లి,జనవరి 28 (జనంసాక్షి): జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోట గ్రామానికి చెందిన తుమ్ ఆనంద్ కుమార్(42) గుండెపోటుతో హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆనంద్ కుమార్ ప్రస్తుతం భీమారం మండలం మన్నే గూడెం గ్రామ తపాలా శాఖ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆనంద్ కుమార్ మృతి పట్ల సహ ఉద్యోగులు, గ్రామస్తులు, కన్నీటి పర్యంతరం అయ్యారు. తపాలాశాఖ తరపున దహన సంస్కరణల నిమిత్తం సిరికొండ సబ్ పోస్ట్ మాస్టర్ జయరాం,ఎం ఓ ఆర్ శ్రీకాంత్ 11000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు.

## ప్రమాదాల నివారణకై ట్రాక్టర్ వెనకాల రేడియం స్టిక్కర్లు తప్పనిసరి:మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి



ఉమ్మడి మేడిపల్లి,జనవరి 28 (జనంసాక్షి): జగిత్యాల జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసుకునే కార్యక్రమాన్ని మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని,వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు లేక ఎంతోమంది ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్ని రకాల వాహనాలకు వెనక భాగంలో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటివి మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదే కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ, మేడిపల్లి కేంద్రం వారి సహకారంతో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్, ఉప సర్పంచ్, వాహనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయికల్ ఇందిరానగర్‌లో నెలలుగా అస్తవ్యస్తమైన సీసీ రోడ్డు

**పిల్లల చదువు, అత్యవసర సేవలకు తీవ్ర అంతరాయం**



జనం సాక్షి రాయికల్ :రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ 3వ వార్డులో గత రెండు నెలల క్రితం మరమ్మత్తుల నెపంతో సీసీ రోడ్డు మరియు లోకల్ వాటర్ పైపులైన్ను పగలగొట్టి వదిలేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.మూడో వార్డులోని ప్రధాన సీసీ రోడ్డుపై అనుకొని ప్రైమరీ స్కూల్ ఉండటంతో విద్యార్థుల రోజువారీ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డుపై తవ్వి వదిలేసిన గుంతల వల్ల చిన్నారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.అదే విధంగా అత్యవసర సమయాల్లో అవసర మయ్యే 108 అంబులెన్స్‌లు, ఇతర సేవా వాహనాలు రాకపోవడం కాలనీ వాసుల్లో భయాందోళనలకు కారణమవుతోంది. ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఇదే ప్రాంతానికి సమీపంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనుండటం. గుంతలు, ధ్వంసమైన రోడ్డు కారణంగా ఓటర్లు పోలింగ్ కు వచ్చే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులు, మున్సిపల్ యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకుని సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఇందిరానగర్ కాలనీ వాసులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడా స్ఫూర్తిని కలిగి ఉన్నతంగా ఎదగాలి అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి



జనం సాక్షి రాయికల్:బాలికలు క్రీడా స్ఫూర్తిని కలిగిఉండి చదువులో రాణించి ఉన్నతంగా ఎదగాలని జగిత్యాల ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లోని పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని బుధవారం ఆమె సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా బాలికలతో ఆమె మాట్లాడుతూ శ్రద్ధ, పట్టుదల, ఏకాగ్రత తో చదివితే మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు.చెడు వ్యసనాలకు, దూరంగా ఉండాలని. అత్యవసర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న సి.యం.కప్ క్రీడా పోటీల గూర్చి తెలుసుకున్నారు రాయికల్ యస్ ఐ సుధీర్ రావు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, పుర్రె రమేష్.పి. గంగాధర్, వ్యాయామ ఉపాధ్యాయులు రవీష్ రెడ్డి భీమేష్,జగన్, ,నితీన్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాలింగేశ్వర ఆలయ వార్షికోత్సవం

వీణవంక జనవరి 28 (జనం సాక్షి) వీణవంక మండలంలోని చల్లూరులో గ్రామంలో శ్రీ మహాలింగేశ్వర స్వామి రెండవ సంవత్సర వార్షికోత్సవం బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు.మహాలింగేశ్వర ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వేదపండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం,శ్రీ గణపతి,మూలమంత్ర శ్రీరుద్రహవనం, అష్టోత్తర పాలభిషేకం,అగ్నిహోమాలు వంటి కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిపించారు.అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దీవెనలు పొందారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్కమిటీ మాజీ చైర్మన్,ఆలయ గౌరవాధ్యక్షులు వాల బాల కిషన్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ పెద్ది సమ్మిరెడ్డి,సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,మాజీ సర్పంచ్లు పెద్ది మల్లారెడ్డి,జక్కు నారాయణ,మాజీ ఎంపీటీసీలు,అర్చకులు రాజగోపాలశర్మ, పండితులు మధుసూదనా చార్యులు భక్తులు,గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జాతర ఏర్పాట్లను పరిశీలించిన తహసీల్దార్ రాజమల్లు



వీణవంక జనవరి 28 (జనం సాక్షి) వీణవంక మండలంలోని చల్లూరు సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లను బుధవారం వీణవంక తహసీల్దార్ దాసరి రాజమల్లు పరిశీలించారు.నేటి నుండి ప్రారంభం కానున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను,భక్తులకు ధర్శనానికి కావలసిన సౌకర్యాలను వీణవంక తహసీల్దార్ రాజమల్లు ఉత్సవ కమిటీ చైర్మన్ బొంగోని రాజయ్య,సమ్మక్క కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు.అనంతరం గద్దెల వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొంగోని రాజయ్య గౌడ్,వైస్ చైర్మన్ తాండ్ర లక్ష్మణ్,గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్ల పెల్లి లక్ష్మణ్, డైరెక్టర్లు,ఆర్ఐనర్సయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డి చేరుకున్న మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (జనం సాక్షి)కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డి.ప్రశాంత్ కుమార్ బుధవారం కామారెడ్డి చేరుకున్నారు, ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్, ఇండస్ట్రీ కలెక్టరేట్ కు చేరుకున్న సందర్భంగా అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ ఎన్నికల పరిశీలకుల రాక సందర్భంగా సందర్భంగా పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.

## రాణాపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

మంథని, (జనంసాక్షి) : మంథని నియోజక వర్గం పరిధిలోని పాల కుర్తి మండలం రాణాపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని రాణాపూర్ గ్రామ ఉప సర్పంచ్ నాగమణి మారీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్ లు వినతిపత్రం అందజేశారు. మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# వనదేవతలను దర్శించుకున్న సేవా అధ్యక్షురాలు



**గోదావరిఖని, జనంసాక్షి :**గోదావరి నది పరివాహక ప్రాంతం కోల్ బెల్ట్ వంతెన వద్ద జరుగుచున్న శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలా జాతరలో అమ్మవార్లను ఆర్జి–1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ సింగరేణి సేవా సమితి సభ్యులందరిని తీసుకొని అమ్మవార్లను దర్శనం చేయించడం జరిగినది. ఈ సందర్భంగా సేవా సభ్యులందరితో కలిసి అమ్మవార్లకు చీర, సారే, గాజులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి అమ్మవార్లను దర్శించుకొని ముడుపులు చెల్లించడము జరిగింది. ఈ సందర్భంగా అనిత లలిత్ కుమార్ మాట్లడుతూ స్థానిక రామగుండం శాసన సభ్యులు ఆదేశానుసారం మున్సిపల్ కార్పోరేషన్, సింగరేణి సంస్థ ఆర్జీ–1 ఏరియా సహకారము అందించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క సారలమ్మ వన దేవతల జాతర ప్రాంగణంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం జరిగినదని తెలిపారు.ఇట్టి జాతర కార్యక్రమములో అమ్మవార్ల దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులందరూ తరలిరావాలని తెలిపారు. ఆలాగే అమ్మవార్ల కృపతో ఆర్జీ. 1 ఏరియా లోని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా సేవా సభ్యులందరికీ అమ్మవార్ల ధర్శనం చేయించిన పిదప ప్రతి ఒక్క సేవా మహిళకు గాజులు కొని ఇవ్వడం జరిగినది. అందరికి భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరి భీనాసింగ్, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష, స్వరూప, అంజలి, సునీతా మరియు సేవా సభ్యులు సత్యవతి, రమాదేవి, సునీతా, లత, అంజలి, శ్రుతిమ, వనిత, సుజాత అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

# జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు

## హాజరైన ఆర్టీవో లక్ష్మణ్.. సిఐ శ్రీనివాస్ గౌడ్



**గంభరావుపేట జనవరి 28 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో జాతీయ రహదారి భద్రత మహోత్సవంలో2026 భాగంగా బుధవారం రోజు ప్రధాన రహదారి కామారెడ్డి సిద్దిపేట రహదారిపై రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం శ్రీసాయి హై స్కూల్ విద్యార్థులచే జరగబోయే ప్రమాదాలపై విద్యార్థులు విన్యాసాలతో ఆకట్టుకున్నారు ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్టీవో లక్ష్మణ్ మాట్లాడుతూ మర్డర్ చేసే దానికంటే పది రెట్లు ఎక్కువ యాక్సిడెంట్స్ లో అమాయకంగా చనిపోతున్నారు కేవలం నిర్లక్ష్యం ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాన్నే మార్చేస్తుంది వాళ్ళ కుటుంబం వారిని రోడ్డున పడేస్తుంది అందుకే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించండి వాహనం క్షేమంగా నడపండి మీకు ఎదుటి వాళ్లకు ఇబ్బంది లేకుండా యాక్సిడెంట్ కాకుండా చూసుకోవాల్సిందిగా మనకు తెలుసు టూ వీలర్ నడుపుతే కచ్చితంగా హెల్మెట్ ధరించాలని కానీ మనము హెల్మెట్ ధరించకుండా టూవీలర్ డ్రైవ్ చేసి ప్రాణాలు కోల్పోతున్నాము కారు నడిపినట్లు అయితే సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలి కానీ సీట్ బెల్ట్ ధరించకుండా యాక్సిడెంట్ గురై చనిపోయిన వాళ్ళు ఎంతోమంది ఉన్నారు మెయిన్ రీజన్ హై స్పీడ్ ప్రతి వెహికల్ హై స్పీడ్ వెళ్లడంతోటి యాక్సిడెంట్ ఎక్కువ అవుతున్నాయి కనీసం ఒక నిర్ణీత వేగంతో వెళ్లినట్లయితే ఆక్సిడెంట్ గురైన కూడా ప్రాణాలు నిలుపుకునే అవకాశం ఉన్నది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ హై స్పీడ్ వల్ల ఆక్సిడెంట్స్ గురై ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తాగి నడపొద్దు మనందరికీ తెలుసు అయినా మనము త్రాగి వాహనాలు నడిపి ఎదుటి వాళ్ళ జీవితాలతో ఆడుకుంటున్నాము వాళ్ళ ప్రాణాలు తీయడమే కాకుండా మన ప్రాణాలు కూడా తీసుకొని మీరు కుటుంబాలను రోడ్డున పడేసుకుంటున్నాము సెల్ఫోన్ డ్రైవింగ్ మాట్లాడుకుంటూ డ్రైవ్ చేయొద్దని తెలుసు అయినా మనము సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి ఆక్సిడెంట్ కు గురవుతున్నాము దయచేసి మా డిపార్ట్మెంట్ తరపున ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించండి నియమ నిబంధనలు పాటించండి మన ప్రాణాలు నేర్పుకుందాం ఎదుటివారి ప్రాణాలు కూడా కాపాడుదాం తెలిపారు, శ్రీ సాయి స్కూల్ చైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి మన కుటుంబాన్ని కాపాడుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్టీవో లక్ష్మణ్, సిఐ శ్రీనివాస్ గౌడ్, గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్, శ్రీ సాయి స్కూల్ చైర్మన్ రాధాకృష్ణ, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు

# బీడీ వర్కర్స్ పేడరేషన్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ. అనుబంధ సంఘం. కామారెడ్డి బీడీ వర్కర్స్ ఫెడరేషన్. కార్యాలయం ముందు బుధవారం జెండా ఆవిష్కరణ నిర్వహించి అనంతరం బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది.కామారెడ్డి జిల్లాఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు.ఎల్. దశరథ్ జండా ఆవిష్కరించారు. ఈ కార్యాలయము ప్రారంభానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు. ఆది రంగారెడ్డి. రాష్ట్ర సహాయ కార్యదర్శి. అయ్యవారి లక్ష్మణ్ ముఖ్యఅథిదులుగా రావడం జరిగింది అనంతరం విలేకరుల సమావేశంలో తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు. ఆది రంగారెడ్డిఅయ్యవారి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలు జీఎస్టీ పేరుతో మరియు క్యాన్సర్ గుర్తు కేంద్ర ప్రభుత్వం పెంచడం వల్ల బీడీ యజమాన్యాలు పరిశ్రమలు పని దినాలు తగ్గించడం జరుగుతుందని అదేవిధంగా కార్మికుల పుట్టగొట్టే లా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకురావడం జరుగుతుందని అదేవిధంగా బీడీ పరిశ్రమపై ఆధారపడిన కార్మికులను వీధిన పడే విధానాలు తీసుకువస్తున్నారని ఆయన అన్నారు. నెలలో పది రోజులు పదిహేను రోజులు బీడీ పరిశ్రమలు పనిచేస్తున్నాయని కార్మికుల కనీసం పెరిగిన ధరలకు పెంచిన రేట్లు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ కూడా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా కార్మికులకు సరిపడు ఆకు తంబాకు కంపెనీలు ఇవ్వడం లేదని అదే విధంగా కార్మికుల వద్ద నెలకు 1000 బీడీలు తీసుకోవడం జరుగుతుందని పిఎఫ్ లేకుండా నాన్ పిఎఫ్ తో కార్మికులతో పని చేయిస్తున్నారని, టేఖర్లకు బట్టి పనిచేసే కార్మికులకు తగిన రేట్లు ఇవ్వడం లేదని అన్నారు. లేని యెడల ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మెలో బీడీ కార్మికులు అందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా. ఏఐటీయూసీ జిల్లా. గౌరవ అధ్యక్షులు. ఎల్ దశరథ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు. కామారెడ్డి బీడీ వర్కర్స్ కామారెడ్డి .ఫెడరేషన్ జిల్లా కన్వీనర్. అనుముల గంగాధర్ లక్ష్మి రాజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సబ్ స్టేషన్ లో బ్రేకర్ పనులను పరిశీలించిన ప్రజాప్రతినిధులు



**రుద్రంగి జనవరి 28 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో రూ. 4 లక్షలతో నూతన బ్రేకర్ మంజూరు కాగా అట్టి పనులను బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరెంటు లో వోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగానే నాలుగు లక్షల రూపాయలు బ్రేకర్ మంజూరు చేయగా అట్టి పనులను పరిశీలించామని శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. బ్రేకర్ కు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుగల చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఎర్రం గంగా నరసయ్య, కొమిరె శంకర్, తర్రే లింగం, పల్లి గంగాధర్, వార్డు సభ్యులు పొన్నూరి శ్రీనివాస్, ఎర్రం అరవింద్, గుగ్గిల వెంకటేష్,శీలం మీనయ్య,దయ్యాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# దర్బారులో పుణ్యవచన కార్యక్రమం

**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక రమేష్నగర్ సెంటర్, కాకతీయనగర్లో ఉన్న హజరత్ తాజుద్దీన్ బాబా దర్బారులో బాబా జన్మదిన వేడుకల సందర్భంగా మూడవరోజు బుధవారం కూల్ పుణ్యవచన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దర్బార్ నిర్వహకులు నారాదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో చేపట్టారు.ఈ సందర్భంగా దర్బారులో ఖురాన్ పట్టింపు నిర్వహించగా, భగవద్గీత పారాయణం కూడా చేశారు. అనంతరం భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా ఐక్యతను చాటే విధంగా ఈ వేడుకలు నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సేవాభావాన్ని ప్రతిబింబించారు.

# ఎస్సి ఎస్టి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్ ఎన్నిక



**రుద్రంగి జనవరి 28 (జనం సాక్షి)**రుద్రంగి ప్రాథమిక పాఠశాల రుద్రంగి ఆవరణలో జరిగిన ఎస్సీ.ఎస్టి ఉపాధ్యాయ సంఘ నిర్మాణ కార్యక్రమం జరిగినది ఇందులో రుద్రంగి మండల ఎస్సీ.ఎస్టీ సంఘం ఎన్నికల్లో దర్మపురి శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల రుద్రంగి ప్రధానోపాధ్యాయులు సంఘ అద్యక్షులుగా మరియు మామిడి తిరుపతి హనుమాన్ తండా ఉపాధ్యాయులు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగినది అదేవిధంగా జిల్లా మహిళా ఉపాద్యక్షులుగా పిట్టల పూర్ణిమ, చెదల వరకళ లను ఎన్నుకోవడం జరిగినదని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కటుకూరి ముఖేష్ అన్నారు అదేవిదంగా నూతన అద్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డి. ఏ ఇస్తూ పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని 317 జివో వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తూ వారి స్వంత జిల్లాలకు పంపాలని పెండింగ్ లో ఉన్న ఆర్థిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి భవన నిర్మాణాలకు శంఖుస్థాపన



**వీణవంక జనవరి 28 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ ఇప్పలపల్లి ,గ్రామాల్లో మహిళా శక్తి సంఘ భవన నిర్మాణాలకు బుధవారం సర్పంచ్లు హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్,ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ మెతుకు కుమార్ రెడ్డి,ఏపీఎం సుధాకర్,స్థానికులతో కలిసి బుధవారం గ్రామాలలో భవనాలకు శంఖు స్థాపనలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి,భూమిపూజ చేసి భవనాల నిర్మాణాలకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్లు హిమ్మత్ నగర్ మ్యాక శ్రీనివాస్, ఇప్పలపల్లి ఉపసర్పంచ్ నవీన్,వార్డు సభ్యులు,సీసీలు ఆనంద్, వి.తిరుపతి,పి.తిరుపతి,వివోలు అంగన్వాడీ టీచర్లు ,గ్రామాల నాయకులు నల్ల తిరుపతిరెడ్డి,మారం తిరుపతిరెడ్డి,తోపాటు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

### సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (జనం సాక్షి)**కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకుసంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు.మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్‌లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మున్సిపల్ వార్డు సభ్యుడు ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు 1,250, ఇతరులు 2,500 చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరికోట సందర్శనకు 50 మంది విద్యార్థులు ఎంపిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (జనం సాక్షి)**జిల్లా కలెక్టర్ అనుమతితో విద్యా శాఖ ఆధ్వర్యంలో 28.నుండి 30 వరకు శ్రీహరికోట ఇస్రో సందర్శనకు 50 మంది విద్యార్థినులను 30 మంది ఉపాధ్యాయులకు అనుమతి ఇవ్వడం జరిగింది.గత నెలలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి, విద్యార్థినులను ఎంపిక చేయడం జరిగింది.ఇస్రో టూర్ ను ఈ రోజున అనగా 28.సాయంత్రం 4 గంటలకు జాయింట్ కలెక్టర్ విక్టర్ జెండా ఊపి విహార యాత్ర ను పంపడం జరిగింది.ఈ విహార యాత్ర ఇస్రో సందర్శన ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందును అని విహార యాత్ర ఇంచార్జీ జిల్లా సైన్స్ ఆఫీసర్స్ శ్రీ సిద్దిరాం రెడ్డి పేర్కొనడం జరిగింది.కలెక్టర్ ప్రత్యేక చొరవ తో మన జిల్లా నుండి ఇలా విహార యాత్రకి తీసుకెళ్లడం, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అదృష్టం అని జిల్లా విద్యా అధికారి రాజు పేర్కొనడం జరిగింది.ఈ విహార యాత్రలో ఇస్రో మరియు విజయవాడ లో సైన్స్ సెంటర్ ను వీక్షిస్తారు.

## తాటి చెట్టుపై నుంచి జారీ పడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

### కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు



**చిగురుమామిడి జనవరి28(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సుధగోని సుదర్శన్ గౌడ్ (58) వృత్తిలో భాగంగా బుధవారం ఉదయం తాటి చెట్టెక్కి,కల్లు దింపే సమయంలో ప్రమాదవ శాత్తు కాలు జారడంతో చెట్టు పై నుంచి క్రిందకు పడిపోయారు.ఈ ప్రమా దంలో సుదర్శన్ గౌడ్ కు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.విషయం తెలుసుకున్న ఉల్లంపల్లి గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ హాస్పిటల్‌కు చేరుకొని బాధితుడి పరిస్థితిని పరామర్శించారు.సుదర్శన్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని కోరినట్టు చెప్పారు.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన సుదర్శన్ గౌడ్ ను ఆర్థికంగా ఆదుకోవాలని సర్పంచ్ శంకర్,గౌడ సంఘం జిల్లా నాయకులు సుధగోని రాజు గౌడ్,సామాజిక సేవకుడు సుధగోని శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని కోరారు.

## సివిల్ సప్లై అధికారులకు సమ్మె నోటీస్ అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో. ఏఐటీయూసీ. అనుబంధ సంఘం కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి కె. శ్రీకాంత్ కి ఫిబ్రవరి 12 2026 రోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సివిల్ సప్లై అధికారి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12. దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు ఇతర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పని భద్రత కల్పించాలని, 55 సంవత్సరాల నుండి ప్రతీ కార్మికునికి పింఛన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తయారుచేసిన కేంద్ర ప్రభుత్వానికి అన్ని రంగాలను ప్రైవేటీపరం చేస్తున్న బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే రవాణా సింగరేణి అనేక రంగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి సిద్ధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల పనిగంటలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై జిల్ల పాలన అధికారి గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ. జిల్లా కార్యదర్శి. పి బాలరాజ్. ఏఐటీయూసీ.జిల్లా గౌరవ అధ్యక్షులు. ఎల్. దశరథ్, సివిల్ సప్లైస్ హమాలి యూనియన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. కె. బాజీ, జిల్లా కోశాధికారి. యు. మైపాల్. కె. సాయిలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడుల రద్దుకు



### ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసు

**గోదావరిఖని, జనంసాక్షి :**ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీ యూ),గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) సంఘాల ఆధ్వర్యంలో ×డి జి ఎం పర్సనల్ ఎం రవీందర్ రెడ్డి గారికి సమ్మె నోటీసులు ఇవ్వడం× జరిగింది. ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న,జి ఎల్ బి.కె.ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్ రామగుండం రీజియన్ అధ్యక్షులు బి అశోక్ లు× మాట్లాడుతూ ...కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేయబోతున్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మికుల, రైతులు భాగస్వాములు కావాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పెడచెవిన పెట్టారన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంఘటిత, అసంఘీత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలన్నారు. లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు.ఈ సమ్మెను విఫలం చేసి ప్రయత్నం చేస్తుందని చెప్పారు.పోరాడి సాధించిన 8 గంటలను 10 గంటలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 12 సమ్మెకు రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం కాదని కార్మికులందరూ ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ యు, జీ ఎల్ బి కే నాయకులు ఈదునూరి రామకృష్ణ,జీ మల్లేశం, చింతల శేఖర్,ఎస్ ప్రసాద్, ఐ రాజేశం. తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణలు

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**పరిశ్రమలకు పుట్టినిల్లుగా ఉన్న రామగుండం నియోజకవర్గాన్ని పునర్నిర్మానం చేసే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026వ సంవత్సర క్యాలెండర్లను బుధవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమనీ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ అన్ని వనరులు అందుబాటులో ఉండి కూడా దశాబ్దాల కాలంగా రామగుండం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అసత్యపు ప్రచారాలు ఆరోపణలు విమర్శలు చేయడం చాలా తప్పని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. సింగరేణి, ఎన్ టి పి సి నిధులతో గత పాలకులు ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేశారే తప్ప మన ప్రాంత ప్రగతిని పట్టించుకోలేదని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన తాను ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. మార్పు ఇప్పుడే మొదలైందని రాబోయే రోజుల్లో ఘనమైన అభివృద్ధిని ప్రజల ముందు ఆవిష్కరిస్తానని అన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సభ్యుల సంక్షేమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యాం కుమార్ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లక్ష్మయ్య, వేల్పుల నారాయణ, శ్రీ దాస్యం లక్ష్మయ్య, కోల లక్ష్మణ్, మాదాసు రామమూర్తి, పూదరి కుమార్, పందిళ్ళ శ్యాంసుందర్, చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, విజయగిరి శ్యామ్, నిట్టూరి జీవన్ బాబు, జక్కం సత్యనారాయణ, రామ్ శంకర్, సత్యం, గోలి సమ్మిరెడ్డి, పాలకుర్తి విజయ్ కుమార్, వాసు ఏబీఎన్ శేఖర్, గంట రవి, శంకర్,కుమార్, కిషన్, చందుపట్ల తిరుపతిరెడ్డి రంగు తిరుపతి రామ్ దేని సదానందం, ఎస్ కే శంకర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శివకుమార్



**ముత్తారం జనవరి 28(జనంసాక్షి)**ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన బియ్యని శివకుమార్ బుధవారం మంథని మంత్రి కార్యాలయంలో తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన శివకుమార్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ.. సర్పంచులంతా ఐక్యతతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సర్పంచుల హక్కులు,గ్రామాల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడి ఎన్నికకు సహకరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల అధ్యక్షుడు తోపాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శివకుమార్ ఎన్నిక కావడం మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి మరింత ఊపొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సర్పంచులందరికీ అండగా నిలుస్తారనే పూర్తి నమ్మకం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,సర్పంచులు మెంగని సమత తిరుపతి,ఇండ్ల కృషవేణి సదానందం,గడ్డం రాజేశం, చిలువేరి జ్యోతి లక్ష్మణ్, రాపెల్లి బొంతల అన్నపూర్ణ కొట్టె ఉపేందర్,కాంగ్రెస్ నాయకులు శ్రీ ఏఎంసీ డైరెక్టర్ బోల్నేని బచ్చం రావు,జాగిరి సమ్మయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవేన సంపత్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ,గడ్డం శశికుమార్కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బోధన్ చక్కెర ఫ్యాక్టరీకి బడ్జెట్లో నిధులు కేటాయించి పునః ప్రారంభించాలని సబ్ కలెక్టర్ కు వినతి



**బోధన్, జనవరి 28 ( జనంసాక్షి ) :** బోధన్ చక్కెర ఫ్యాక్టరీని తిరిగి తెరిపించే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించి ఫ్యాక్టరీకి పూర్వవైభవం తీసుకుని రావాలని కోరుతూ బుధవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర సభ్యులు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ, నైజాం రాజు ఆధ్వర్యంలో 1932లో నిర్మించిన బోధన్ చక్కెర ఫ్యాక్టరీకి ఆసియాలోనే మంచి పేరు ఉందన్నారు. అయితే పాలకుల నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీ రోజురోజుకు శిథిలావస్థకు చేరుకుందని దాంతో వేలాదిమంది కార్మికుల కుటుంబాలలో చీకట్లు కమ్ముకున్నాయన్నారు. గత బిఆర్ఎస్ సర్కారు ఫ్యాక్టరీని 100 రోజులలో తెరిపిస్తామని చెప్పినప్పటికీ చేసిన దాఖలాలు లేవన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఇచ్చిన వాగ్దానం సైతం నెరవేరలేదన్నారు. అందువల్ల ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొట్టి నాగన్న, డివిజన్ నాయకులు సాయిలు, సిద్ధ పోశెట్టి, హెచ్ నాగేష్, .తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మండలంలో ఘనంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

## 30వ తేదీన సాలూర మండలంలో



**బోధన్, జనవరి 28 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోని 18 సంవత్సరాల లోపు యువతీ యువకుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను బుధవారం మండలంలోని కల్దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్ చేతులమీదుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువత పెద్ద సంఖ్యలో హాజరై కబడ్డీ, వాలీబాల్, కోకోతో పాటు అథ్లెటిక్స్ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల ప్రారంభ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి క్రీడా కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తూ గ్రామీణ, పట్టణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యమని తెలిపారు. మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది వంటివని అన్నారు. గ్రామ, పట్టణ స్థాయి నుంచే క్రీడాకారులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జ్యోతి, విడిసి చైర్మన్ గంగాధర్, పీడీలు సంగీతరావు, సునీత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్దుర్కి ఉపాధ్యాయులు నగేష్, ప్రవీణ్ నారాయణ తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

**ఈనెల 30వ తేదీన సాలూర మండలంలో...**

కాగా ఈనెల 30వ తేదీన సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించనున్నట్లు సాలూర మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 30 31వ తేదీలలో రెండు రోజులపాటు సీఎం కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ మేరకు పోటీలో పాల్గొనే క్రీడాకారులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజుగౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**ఎడపల్లి, జనవరి 28 ( జనంసాక్షి ) :** జిల్లా సర్పంచుల ఫోరం ప్రధా న కార్యదర్శిగా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ జిల్లాలో 31 మండలాలు ఉండగా 21 మండలాల సమైక్య ఫోరం అధ్యక్షులు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని జిల్లా సర్పంచుల సమైక్య కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా సర్పంచుల ఫోరం సంఘం అధ్యక్షుడిగా మునిపల్లి చిన్న సాయిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కె మోహన్, కొమ్ముల సాయవ్వ, నల్ల రాజు, ఉమారాణిలను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ ను ఎన్నుకున్నారు. అలాగే జనార్దన్ రెడ్డి (మోపాల్), అరిగెల జనార్ధన్ (భీంగల్), వంగల నీలిమ సాయ గౌడ్ (మోస్రా) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగుల రాజు గౌడ్ మాట్లాడుతూ, సర్పంచుల సమైక్య ఫోరం నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా తన విధులను పూర్తిస్థాయిలో ముందుండి అందరిని కలుపుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. జిల్లా సర్పంచుల సమైక్య ఫోరం కమిటీలో బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సహకారంతో తనకు సర్పంచుల సమైక్య ఫోరం జిల్లా కమిటీలో చోటు కల్పించి ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికకు పూర్తిస్థాయిలో సహకరించిన బోధన్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డికి, తోటి సర్పంచుల సమైక్య ఫోరం అధ్యక్షులకు, జిల్లా కమిటీలు, కార్యవర్గ సభ్యులకు , ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాగుల రాజు గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే అతి తక్కువ వయసులోనే ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రజల మనిషిగా ఎన్నికైన నాగుల రాజు గౌడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా అలాగే జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కామ్రేడ్ కర్నాటి యాదగిరి ఆశయాలను ముందుకు తీసుకుపోదాం

## బి. మల్లేష్



బోధన్, జనవరి 28 ( జనంసాక్షి ) : కామ్రేడ్ కర్నాటి యాదగిరి ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నాయకుడని, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి ఈ దేశంలో కార్మికుల, ప్రజలుకష్టాలు పోవాలని ఒక మనిషిని మరొక మనిషి దోపిడి చేయని వ్యవస్థ రావాలని సమ సమాజ స్థాపనకై తన తుది శ్వాస వరకు పనిచేసిన వ్యక్తి అని ఆయన నమ్మిన ఆశయాల కోసం పనిచేయాలని బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 1వ తేదీన కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రీ నగర్ లోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని దానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ఎండి ఇర్షాద్ పాషా, డి. నాగేశ్వర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి సాయి బాబా, జిల్లా నాయకులు సి.హెచ్ రమేష్, జి.దేవయ్య, జి.లాలయ్య విద్యార్థి సంఘ నాయకులు భాను, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



**బోధన్, జనవరి 28 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళా శాలలో స్వీకరిస్తున్న కౌన్సిలర్ల నామినేషన్ కేంద్రాలను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) అంకిత్ పరిశీలించారు. ఈ మేరకు హెల్ప్ డెస్క్ తో పాటు నామినేషన్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డిఈ యోగేష్ తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే మిషన్ భగీరథ నీటి సరఫరా లో అంతరాయం



**ముస్తాబాద్ జనవరి 28 (జనం సాక్షి )**ముసాద్ మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్షల ఆధ్వర్యంలో నూతన సర్పంచులు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నేటి సమస్య రాకుండా ముందస్తు సర్పంచులకు అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేశారు . సర్పంచులు గ్రామాలలో నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. మోటార్లు కాలిపోయి ఎక్కడికక్కడే ఉండిపోయాయి. గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ నీరు అందించలేకపోయారు. సిసి రోడ్లను తవ్వి అక్కడే వదిలేశారు. గ్రామాలలో ఉన్నటువంటి మంచినీటి ట్యాంకులకు రంగులు దిద్ది బిల్లులు స్వాజేశారు. మిషన్ భగీరథ నీరు సరిగా సరపురం కావడం లేదని మండల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మిషన్ భగీరథ అధికారులు సర్పంచ్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మిషన్ భగీరథ నీటి సరఫరా లో అధికారుల నిర్లక్ష్యంతోనే సరఫరాల అంతరాయం ఏర్పడుతుందని అన్నారు గతంలో అధికారులు మిషన్ భగీరథ పైప్ లైన్, ట్యాంక్ లో ఏర్పాట్లు నాణ్యత పాటించలేదని కొన్ని ట్యాంకులకు పాత ట్యాంకులకు రంగులు వేసి బిల్లులు పొందాలని కూడా సరిగా వేయలేదని అన్నారు నాసిరకం పైపులు వేయడంతో పైపులు పగులుతున్నాయని అన్నారు అధికారులు దీనిపై పూర్తి విచారణ జరిపి నీరు ప్రజలకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవో ల చ్చాలు, మిషన్ భగీరథ డియి పావని, రాము, ఏఈ దివ్య, సూపరింటెండెంట్ వినోద్ కుమార్, ఎంపీఓ వహీద్, వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్కు దొరకిన అర తులం బంగారం



**గంభీరావుపేట జనవరి 28 (జనం సాక్షి):** మండలంలోని గజ సింగవరంలో ఆటో డ్రైవర్ రాజేష్ కు మంగళవారం దొరికిన అర తులం బంగారు ఉంగరం ను యాదవ సంఘం అధ్యక్షుడు చెరుకూరి దేవయ్యకు అందించారు. గజ సింగవరం లో మల్లన్న దేవాలయంలో ఉత్సవ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆటోలో విచ్చేస్తున్న భక్తుల ఉంగరం అందులో పడిపోయింది. ఆటోలో దొరికిన అర తులం బంగారు ఉంగరంను ఆలయం కమిటీ అధ్యక్షుడుకు ఆటో డ్రైవర్ అందించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ రాజేష్ ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడ్ని పరామర్శించిన తుల ఉమా



**రుద్రంగి జనవరి 28 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూదరి శ్రీనివాస్ తండ్రి పూదరి లక్ష్మిరాజం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా స్థానిక నాయకులు సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, వార్డు సభ్యులు ఉప్పులూటి గణేష్, మరియు కొడగంటి శ్యామ్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ?. మరణించిన పూదరి లక్ష్మిరాజం ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చినట్లు తెలిపారు.

## చిప్పలపల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి



**ముస్తాబాద్ జనవరి 28 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల చిప్పలపల్లి గ్రామ శివర్ లో అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుందని అటివిశాఖ అధికారి అంజలి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు రాత్రి వేళలో పొలాల దగ్గరికి వెళ్లకూడదు ఉదయం ఏడు తర్వాతనే పొలాల వద్దకు వెళ్లాలి చేతిలో కర్ర పట్టుకొని వెళ్ళాలి పశువులు గేదలు ,మేకలు, ఆవులు, వివిధ రకాల పశువులను పొలాల వద్ద ఉంచకూడదు. ఇంటి వద్దనే ఉంచుకోవాలి గోపాలపల్లి అటవీ ప్రాంతంలో కూడా తిరుగుతుంది అక్కడ ఉన్నటువంటి గ్రామస్తులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి రెండు గ్రామాలకు ప్రజలకు సూచించారు ఆమె వెంట అటవీ శాఖ అధికారులు గ్రామస్తులు ఉన్నారు.

## చొప్పదండి మున్సిపల్ పై గులాబీ జెండా ఎగురవేస్తాం



**చొప్పదండి, జనవరి 28 (జనం సాక్షి):** ప్రతిష్టాత్మకంగా జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం లోని ఏకైక మునిసిపాలిటీ చొప్పదండి మునిసిపాలిటీ పై గులాబీ జెండాను ఎగురవేస్తాం అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి పట్టణంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగభాలులుబి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. బుధవారం చొప్పదండి పట్టణంలో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి కార్యకర్తలను ఉద్దేశించి గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగ బాలు మాట్లాడుతూ ఈ మున్సిపల్ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైన వని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అప్పుడే అన్ని స్థానాల్లో అభ్యర్థులు గెలిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. పార్టీ కార్యకర్తలే అభ్యర్థుల గెలుపు బాటను నిర్ణయిస్తారని, కార్యకర్తల కృషి వాళ్లే పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు అవకాశం ఉంటుందని, అందుకోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు సైనికుని వలె పనిచేసే చొప్పదండి మున్సిపల్ పై గులాబీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని, కార్యకర్తలు అధైర్యపడవద్దని తప్పకుండా ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ ,మాజీ జెడ్పిటిసిలు మాచర్ల సౌజన్యబివినయ్ కుమార్, ఈపనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లు ఆరేళ్ల చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాధురి శ్రీనివాస్, నాలుమాచు రామకృష్ణ, రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఎండి జహీర్, నాయకులు మా ఊరపు మహేష్, పోరండ్ల నితీష్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

### కలెక్టర్ పమేలా సత్పతి



**హుజురాబాద్, జనవరి 28 ( జనం సాక్షి)** :ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయని కాంగ్రెస్ ను కార్పోరేషన్ ఎన్నికల్లో నిలదీయండి




**గోదావరిఖని, జనంసాక్షి:**గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను అమలుపర్చకుండా ప్రజలను మె?సం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్పోరేషన్ ఎన్నికల్లో ఓట్లు అడిగెందుకు వస్తే కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును చూపించి ప్రజలు నిలదీయాలని, అబద్దాలకు మె?సాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ కి బుద్ధిచేప్పి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు చేయకుండా మెండి చెయ్యి చూపిందన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్ కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు.. బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పార్టీ సర్వే సమన్వయ కమిటిలు ఎంపిక చేస్తాయని సోషల్ మీడియా లో ఆశవహులు తమకే టికెట్ వచ్చిందని ప్రచారాలు చెయవద్దన్నారు. కలసి కట్టుగా పని చేసి రామగుండం మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవద్దమని పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆవునూరి వెంకటేష్, బచ్చాల రాములు, ప్రదీప్ , తదితరులు పాల్గొన్నారు.

# మేడారం కోయ పూజారులచే సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం



**గోదావరిఖని, జనంసాక్షి ;**గోదావరిఖని సమీపాన గోదావరి నది ఒడ్డున 18వ జాతర జరుపుకుంటున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు కానీ విని ఎరుగని రీతిలో మేడారం జాతరను మరిపించే రీతిలో ఏర్పాటు చేసి భక్తుల రాకకై స్వాగతిస్తుంది ఈ 18వ జాతరకు ఒక ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన 17 జాతరలు 1992 నుండి ఫెర్రీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాటయింది.ఆనాటి నుండి రోజురోజుకు బలపరుస్తూ భక్తుల రద్దీ పెరుగుతూ గద్దెల నిర్మాణంలో మార్పులు చేర్పులు జరుగుతూ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఒక యుద్ధ ప్రాతిపదికన ప్రతి రెండేళ్లకు ఒకసారి కొనసాగిస్తూనే వస్తుంది ఇటీవల గోదావరి నీరు బ్యాక్ వాటర్ పూర్తి స్థాయిలో నిండి ఈ సమ్మక్క సారలమ్మ గద్దెలన్నీ మునిగిపోయి వంపు ప్రాంతాల గురి కావడంతో ఈ శాశ్వత నూతన నిర్మాణ పనులను చేపట్టాలని ఆ సమవ్వసారుల తల్లులు మా రామగుండం నియోజకవర్గం రాజన్న మన అందరి ప్రియతమ నేత ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రోత్సహించి ఒక్కసారి గద్దెల నిర్మాణం పనులు చూసి ఎలాంటి ఇబ్బందులకు లేకుండా నాకు భక్తుల సౌకర్యాలు కల్పించండి అని సూచించిన ప్రకారంగా వెంటనే నాకు మక్కాన్ సింగ్ స్పందించి సింగరేణి యాజమాన్యంతో నాలుగున్నర కోట్లు ఎన్టిపిసి కార్పొరేషన్ తో మొదలకోట్లు తను స్వయంగా కోటి రూపాయలు ఖర్చు చేసి ఆ తల్లి ని 17 సార్లు కొలిచిన రీతి కంటే ఎక్కువ స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించుకొని మూడున్నర మాసాలు జాతర కమిటీతో సంబంధిత పరిశ్రమల యాజమాన్తో చర్చించి అవిరామ కృషిచేస్తూ 24 గంటలు తాను నిద్రపోకుండా తన అనుచరులను కూడా నిద్రపోనివ్వకుండా సంబంధిత సమస్యలను అలసిపోకుండా పనులు చేయించి ఈనాడు ఉత్తర తెలంగాణ జిల్లాలలోని గోదావరినది ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంలో వెల్లి విరిసిందని చెప్పుకోవడం హర్షనీయం.

# నామినేషన్ల స్వీకరణ ప్రారంభం



**చొప్పదండి, జనవరి 28 (జనం సాక్షి** ):రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా చొప్పదండి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నామి నేషన్ల స్వీకరణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు .చొప్పదండి పట్టణంలోని 14 వార్డుల అభ్యర్థుల ఎన్నికలుగాను నిర్వహించే ఎన్నికలలో భాగంగా ఆయా వార్డులలో పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్ స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించగా పట్టణంలోని 14 వార్డులలో మొత్తం 10 నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. జిల్లా అదనపు ఎన్నికల అధికారి డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ,ఎన్నికల అబ్జర్వర్ జితేందర్ రెడ్డిలు పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నర్సరీలో 5200 మొక్కల పెంపకం

## సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



**రామగిరి జనం సాక్షి:**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామములోని బుధవారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు సందర్శించారు. 5,200 ల వివిధ రకాల మొక్కలను పెంచుతు న్నమని ఆమె తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ మొక్కలను పెంచుతున్నామని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో వీటిని గ్రామములో పలు ఏరియాలో నాటడం జరుగుతుందని తెలిపారు. మొక్కలను సరిగ్గా పరిరక్షించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్ ,వన సేవకులు ఈరవేన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి  చంద్రశేఖర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపాలిటీ లోని 7, 8, 27 వార్డుల్లో సిపిఎం పోటీ చేస్తుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ఓటు వేసిన వారికి ముఖం కూడా చూపించకుండా తమ స్వలాభాల కోసం వ్యాపారాలు, కబ్జాలు, సెటిల్మెంట్ ల కోసం తిరిగే నాయకులకు ఓటు వేయవద్దని, ప్రజల కోసం కొట్లాడుతూ తప్పుడు కేసులు మీదేసుకొని లాఠీచార్జీలు, దెబ్బలు తిని జైలు కెళ్ళి తిరిగి మళ్లీ ప్రజల కోసం కొట్లాడుతున్న సిపిఎం అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని మీ మీ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ మోతిరామ్ నాయక్ కొత్త నరసింహులు పాల్గొన్నారు.

# కోతులను పట్టించిన గ్రామ సర్పంచ్



**ముత్తారం జనవరి 28(జనంసాక్షి)**పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయిందని.వానర మూకలు ఇళ్లపై పడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడమే కాకుండా..చిన్నపిల్లలు,వృద్ధులపై దాడులు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురవుతున్నారని తెలుపడంతో బుధవారం కోతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు కోతుల బెడద తగ్గిస్తానని ఇచ్చిన వాగ్దానం మేరకు గ్రామంలోని సుమారు 200 పైగా కోతులను పట్టించి అటవీ ప్రాంతానికి తరలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య అయినా తమ దృష్టికి వస్తే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# వేములవాడ తహసీల్దార్ గా జయంత్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 28 (జనంసాక్షి)** వేములవాడ తాసిల్దార్ గా ఆకారపు జయంత్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు తంగళ్ళపల్లికి బదిలీ కాగా  తంగళ్ళపల్లి నుండి జయంత్ వేములవాడకు బదిలీపై వచ్చారు.

# బీఆర్ఎస్, బీజేపీల నుండి కాంగ్రెస్‌కు ఆగని వలసలు :పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు



**బోధన్, జనవరి 28 ( జనంసాక్షి )** : గులాబీ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీకి వలసలు ఆగడం లేదు. బుధవారం బోధన్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్, బీజేపీ ముఖ్య నాయకులు  రుద్ర సత్య నారాయణ, మిద్దెల రామరాజు, విద్యా సాగర్, మండవ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రుద్ర ఉమ  సత్య నారాయణ, అరుగొండ రవి, దేవా శంకర్, ప్రవీణ్, నవీన్, దేవ సాయిలు, శైలెందర్ లకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి , బోధన్ టౌన్ ప్రెసిడెంట్ పాషా, దాము, ఆదినారాయణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించిన మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి

**మల్లపూర్ జనవరి26( జనంసాక్షి)** మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి బాలికల క్రీడోత్సవాలు మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత నివ్వాలని క్రీడలతో శారీరక , మానసిక వికాసం పెంపొందుతుందని , శారీరిక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు , నియాజకవర్గ ,జిల్లా , రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు .కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి , ఎస్ జి ఎఫ్ కార్యదర్శి చంద్రకళ వ్యాయమ ఉపాధ్యాయులు రాజశేఖర్ , వినోద్ , విక్రమ్ కవిత పాల్గొన్నారు

# చిప్పలపల్లి లో జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత క్యాంప్



**ముస్తాబాద్ జనవరి 28 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ మా చిట్టి లచ్చయ్య ఆధ్వర్యంలో కుంజర యాత్ర  ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కిమ్స్ ఫౌండేషన్ ట్రైన్ విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 37వ ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లీనింగ్ ఫిబ్రవరి 1 ఆదివారం రోజున మండల పరిషత్ పాఠశాలలో క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. క్యాంపుకి కాళీ కడుపుతో రావాలి అన్ని పరీక్షలు చేసిన తర్వాత ఉదయం పూట టిఫిన్స్ కూడా అందిస్తాం.వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# కల్వచర్ల గ్రామపంచాయతీ అప్పగించాలి

**రామగిరి, జనంసాక్షి :**వివో ఇతర పక్క భవన నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాల అన్నింటినీ  కల్వచర్ల గ్రామపంచాయతీకి అప్పగించాలని కోరుతూ బుధవారం కల్వచర్ల స్థానిక సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి రామగిరి మండల తహసీల్దార్ సుమన్ కి వినతి పత్రాన్ని అందజేశారు.

# ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా 2వ సారి మారం జగదీశ్వర్ ఎన్నిక



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనంసాక్షి) :**తెలంగాణ ఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా రెండవసారి ఎన్నిక కావడం పట్ల ఫలు సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.  ఈ సందర్భంగా తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎన్జీవోల సంఘ భవనం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తెలంగాణ ఎన్జీవోల సంఘ నాయకులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్ల సంఘ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, డ్రైవర్ల సంఘం నాయకులు, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ ని శాలువాతో సత్కరించి, గజమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల హక్కుల సాధనలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ఉద్యమాలకు నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రేడ్డి, జిల్లా సహ అధ్యక్షులు ఓంటేల హర్మేందర్ సింగ్, మేన్నేని సందీప్ రావు, గెజిటెడ్ అధికారులు కాళీచరణ్, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

○ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి



**హుజురాబాద్, జనవరి 28 (జనంసాక్షి) :** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని మేడారంలో మొక్కులు చెల్లించుకున్న బిఆర్ఎస్ నాయకులు

**గంభీరావుపేట జనవరి 28 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని బుధవారం రోజు మేడారంలో మొక్కులు చెల్లించుకున్నారు వారు మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని మేడారం లో ముక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలోదమ్మన్నపేటగ్రామ శాఖ అధ్యక్షులు వేణు మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సంజీవ్ బాలరాజు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన హెచ్.ఎం సస్పెన్షన్

నిజామాబాద్ బ్యూరో,జనంసాక్షి జనవరి 28 : ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన ఆర్మూర్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డి సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్మూర్ లోని 4, 5, 6 వార్డుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ)గా హెచ్.ఎం వనజా రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఎన్నికల విధులకు గైర్హాజర్ అయ్యారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి వచ్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు హెచ్.ఎం వనజా రెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మున్సిపల్‌ల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించాలి

కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు 53 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం 80 కోట్లతో కోర్టు నూతన భవనం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని 21 నర కోట్లతో రానున్న రోజుల్లో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పనిచేస్తున్నారని రెండు సంవత్సరాల కాలంలో పెద్దపల్లికి 4 పోలీస్ స్టేషన్ లు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే దేనిని ఈ ప్రాంత అభివృద్ధిపై ఎమ్మెల్యేకు ప్రత్యేక ప్రేమ ఉందని ముఖ్యమంత్రికి అత్యంత సన్నిధిగా ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సుల్తానాబాద్ చెరువు ప్రాంతానివి ఎనిమిది కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాంచేందుకు ఎమ్మెల్యే నిర్విరామ కృషి చేశారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరిచేలా సహకరించాలన్నారు. టూరిజం మంత్రి కృష్ణారావు ఈ బిప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా మార్చేందుకు సహకరిస్తున్నారని చారిత్రాత్మక కట్టడాలైన రామగిరి కీల తో పాటు అనేక చారిత్రాత్మక ప్రాంతాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి పరిచేందుకు మంత్రి ప్రత్యేక చొరవ చూపెడుతున్నారని అన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని బ్రష్టు పట్టించారని ప్రస్తుతం ఉన్న శాసనసభ్యులు విజయ రమణారావు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు గెలుపు గుర్రాలకు టికెట్లు కేటాయిస్తామని ఆశవాహులు నిరాశ చెందకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రెండు సంవత్సరాల కాలంలోనే 1000 కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి పరచడం సామాన్య విషయం కాదని అభివృద్ధికి మారుపేరు పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రామారావు అని అన్నారు. ఆశావాహులు ఎవరు నిరాశ చెందవద్దని పార్టీ వారికి సముచిత స్థానం కల్పిస్తుందని మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అనేక నామినేటెడ్ పదవులు లభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఎనిమిది లక్షల కోట్లకు అప్పులు కట్టేందుకు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఆపులను తీసుకువచ్చి వాటిని తీరుస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని మరో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోనే ఉంటుందని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందకుండా మున్సిపాలిటీలలో పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగిరేసేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, సారయ్య గౌడ్, సాయిరి మహేందర్,ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, బిరుదు సమత కృష్ణ, ఊట్ల వరప్రసాద్, ముత్యాల రవీందర్,కందుకూరి ప్రకాష్ రావు,పెగడ పరుశు రాములు,గరిగే శ్రీనివాస్,తొర్రి కొండ ప్రభాకర్,గాదాసు రవీందర్,కరుణాకర్, చింతల సునీత రాజు, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## ఐల రమేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**సుల్తానాబాద్,జనవరి 28(జనంసాక్షి) :** మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఐల రమేష్ తన అనుచరులతో బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా అనుచరులతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భారీ బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.



# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

## ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం



**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి జనవరి 28 :** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని కంటేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు, టీటీడీ కల్యాణ మండపంలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించు కుని, వెంట వెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయా లని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని సూచించారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డు కు చెందిన ఓటరు అయి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరు కూడా ఎలాంటి అపోహలు, సందేహాలకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులు ఉన్నారు.

### పారమిత వరల్డ్ స్కూల్ లో అంబరాన్నంటిన

# "స్థవన్ "విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద్ రావు**

**కరీంనగర్, జనవరి 28 (జనంసాక్షి) :** స్థానిక కరీంనగర్ లోని అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ సి.బి.ఎస్ .సి పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము స్థవన్ అనే పేరుతో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ప్రసాద్ రావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో అనేక సవాళ్ళను ఎదుర్కుంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచుకోవాలో తెలిపారు. సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను, స్వీయ క్రమశిక్షణ, నియంత్రణ ఏర్పరుచుకున్నారని అన్నారు. విద్యార్థులు వారి పాఠశాల విద్య ను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి




వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురా నుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు. అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం, నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమము ఆద్యంతము ఆనందభరితంగా ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా 9 వ తరగతి విద్యార్థులచే ఉత్సాహాన్ని గొలిపే పలు రకాల పాటలపై చేసిన నృత్య ప్రదర్శనలు పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. జానపద, రాక్, శాస్త్రీయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభ చేకూర్చాయి. ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, వినోద్ రావు, రాకేష్, అనుకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపల్ ఎం. శ్రీకర్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం

**మైటింక్లయిన్ కాలనీ జనవరి 28 (జనంసాక్షి) :** పట్టణములోని విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశము ఫిబ్రవరి 1న నిర్వహిస్తున్నట్లు నాగులమల్యాల రాజమౌళిచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయము 10.30గంటలకు శ్రీ విశ్వకర్మ శివాలయం ఆవరణలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, 8వకాలనీ, పోతన కాలనీలో ఉండే ప్రతి ఒక్క కుటుంబ బాంధవుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీని, శ్రీ విశ్వకర్మ శివాలయ కమిటీలనను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## గుండెపోటుతో సింగరేణి కార్మికుడి మృతి



**మైటింక్లయిన్ కాలనీ జనవరి 28 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్ నందు జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శంకరయ్య బుధవారం గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు తోటి కార్మికులు, యూనియన్ నాయకులు తెలిపారు. వెంటనే సింగరేణి ప్రధాన ఆసుపత్రికి చికిత్స నిమిత్తము తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. శంకరయ్య మృతి సమాచారం అందుకున్న ఆర్జీ-2 ఏఐటీయూసీ సహాయకార్యదర్శి బీ. శ్యాంసన్ ఆసుపత్రికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆనంతరం అతని భౌతికకాయాన్ని స్వంత గ్రామానికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

### తురకల మద్దికుంటలో పెద్దగుట్ట

## సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం

**డప్పు చప్పుల మధ్య ఒగ్గు కళాకారుల నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాలు**

**పెద్దపల్లి,జనవరి 28(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట లో నీ పెద్దగుట్ట వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం సాయంత్రం పూజార్లు శ్రీనివాస్ భాస్కర్, మధ్య శివసత్తులు పూణకంతో బోనం ఎత్తుకొని సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు డప్పు చప్పుల మధ్య,



ఒగ్గు కళాకారుల నృత్యాలతో అంగరంగ వైభవంగా జరిగాయి. అర్ధరాత్రి వరకు కొలువు ధీరనున్న సమ్మక్క ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గోగు రాజయ్య యాదవ్, ఉప సర్పంచ్, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్, ముత్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల నరేష్, యాదవ సంఘం అధ్యక్షులు దాడి కనకయ్య యాదవ్, వార్డు సభ్యులు కొండ సరిత రమేష్ యాదవ్, వేల్పుల శ్రీనివాస్ యాదవ్ , చిట్టేటి సంపత్ రెడ్డి, సమ్మక్కజాతర వైస్ చైర్మన్ కత్తర్ల శ్రీనివాస్, కొండ లక్ష్మయ్య, కొండ రాజయ్య, సందన వేణి తిరుపతి, బోయిని పోచాలు దాడి రాజయ్య, దాడి కనకయ్య, దాడి ఐలయ్య, జాతర కమిటీ సభ్యులు, వివిధ వార్డు సభ్యులు, తదితరులున్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలు



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలంలోని శివంగలపల్లె గ్రామంలో జరుగు సమ్మక్క సారలమ్మ జాతర సాంప్రదాయకంగా జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని భక్తిశ్రద్ధలతో పూజించుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు మరియు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు

## పాడిపంటలు సమృద్ధిగా పండాలి

**- సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు**

**కోనరావుపేట(జనంసాక్షి):** కొనరావుపేట మండలంలోని శివంగాలపల్లె గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వేములవాడ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు దర్శించుకుని పూజించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ రైతులను పాడిపంటలను సమృద్ధిగా ఉండే విధంగా చూడాలని అన్నారు జింక వెంకటి గొట్టె రామచంద్రం ఇతర నాయకులు పాల్గొన్నారు



## సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ టెస్కాబ్ చైర్మన్

**ఎల్లారెడ్డిపేట, జనవరి 28, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాతృమూర్తి నర్సవ్వ మంగళవారం మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న టెస్కాబ్ మాజీ చెర్మన్ కొండూరి రవీందరావు ఇంటికి వెళ్ళి బుధవారం మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ ఎలగందుల నరసింహులును పరామర్శించారు. మృతి చెందిన సర్పంచ్ తల్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, గంభీరావుపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ మాజీ అధ్యక్షులు రాజు ఉన్నారు.



## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష షెడ్యూల్ విడుదల

### తెలంగాణ ఆదర్శ పాఠశాల

**సదా శివనగర్ జనవరి 28 (జనంసాక్షి)** సదాశివనగర్ యందుగల ఆదర్శ పాఠశాలకు ప్రవేశ పరీక్ష షెడ్యూల్ విడుదల చేయడమైనది. ఆరవ తరగతిలో ప్రవేశం పొందగూరు విద్యార్థులు 28 జనవరి 2026 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు అప్లికేషన్ చేసుకోవాలని కోరడమైనది .అప్లికేషన్ చేసుకోవడానికి కావలసిన అర్హత మరియు ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతూ ఉండాలి ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి ఒక బోనాఫైడ్ తీసుకోవాలి.

ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో మరియు ఓసి విద్యార్థులకు 200 రూపాయలు బి సి, ఎస్ సి, ఎస్ టి , దివ్యాంగులు, మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు కు 125 రూపాయలు చెల్లించాలి. దరఖాస్తు ఆన్లైన్ ద్వారా చేసుకోవాలి. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి వెబ్సైట్ వివరాలు బిఎఎ.బివశ్రీజీనిఇజీనిజీ.ఐనీల.తిని ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకోవడానికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మరియు దివ్యాంగ విద్యార్థులకు సదరం సర్టిఫికెట్ అవసరం ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రవేశం పొందగోరు విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఖాళీలను బట్టి మెరిట్ మార్కుల ఆధారంగా ఖాళీ సీట్లను నింపడం జరుగుతుంది .

ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను 9 ఏప్రిల్ 2026 నుండి డౌన్లోడ్ చేసుకోవాలి.

ప్రవేశ పరీక్ష ఆరవ తరగతి విద్యార్థులకు 19 ఏప్రిల్ 2026 రోజున ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు 19 ఏప్రిల్ 26 రోజున నిర్వహించడం జరిగింది. కావున అర్హత గల విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## మొదలైన కౌన్సిలర్ల నామినేషన్ పర్వం

### తొలి రోజు 24 కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్

**సుల్తానాబాద్,జనవరి 28(జనంసాక్షి) :** కౌన్సిలర్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వీకరించగా తొలి రోజు 24 మంది కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు అధికారులు తెలిపారు. ఆరవ వార్డు నుండి భాకం సాయికిరణ్, 13 వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉస్తేంరవీందర్, 14వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా మేకల రాణి, ఐదవవార్డు నుండి గరిగే శోభారాణి, నాలుగో వార్డు నుండి బిరుదు రాధాకృష్ణ 12వ వార్డు నుండి దున్నపోతుల లలిత, ఒకటవ వార్డు నుండిబి ఆర్ యస్ పార్టీ అభ్యర్థిగాపసెడ్ల సమత, రెండవ వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాజుల రాజమల్లు, 13వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిద్ద తిరుపతి, 14వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, 15వ వార్డు నుండి గాదాసు మంజుల, 12వ వార్డు నుండి అమ్మిరి శెట్టి శ్రావణి 9వ వార్డు నుండి తొర్రికొండ ప్రభాకర్ తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు.









